www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 51 | హైదరాబాద్ | శనివారం | 09-05-2025 | పేజీలు: 04 | వెల 2/-

## నేను కూలిపోయా.. వెంటనే విజయ హాస్పిటల్లో చేర్చారు!

**హైదరాబాద్ మే 09(సిద్దిపేట పవర్):**

మెగాస్టార్ చిరంజీవి, శ్రీదేవి జంటగా కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై అశ్వనీదత్ నిర్మించిన 'జగదేక వీరుడు అతిలోక సుందరి' 35 ఏళ్ల సందర్భంగా మే 9న రీరిలీజ్ కానుంది. చిరంజీవి, అశ్వనీదత్, రాఘవేంద్రరావు ఈ సందర్భంగా జ్ఞాపకాలను పంచుకున్నారు. చిరంజీవి మాట్లాడుతూ, "'జగదేక వీరుడు అతిలోక సుందరి'కి 35 ఏళ్లా? షూటింగ్ రోజులు ఇప్పటికీ తాజాగా గుర్తున్నాయి. శ్రీదేవితో రెండు సినిమాల తర్వాత ఇది చేశాం, కానీ ఇదే మొదటిదన్నట్లు ప్రేక్షకులు ఆదరించారు. రాఘవేంద్రరావు సినిమాలు వరుసగా ఫ్లాప్ అవడంతో ఆయన్ను తీసుకోవద్దని చాలా మంది సలహా ఇచ్చారు. కానీ నేనూ, అశ్వనీదత్ ఆయనతోనే చేయాలని, లేకపోతే సినిమానే వద్దని నిర్ణయించాం. ఫలితాలతో టాలెంట్‌ను అంచనా వేయకూడదు. టెక్నీషియన్‌గా రాఘవేంద్రరావు ఎప్పుడూ ఫ్లాప్ కాలేదు. ఈ సినిమా కోసం ఆయన ప్రాణం పెట్టారు, అందరి సలహాలతో చిత్రాన్ని చెక్కారు.

27 మంది రచయితలు పనిచేశారు, నేనూ 35 రోజులు రైటింగ్ విభాగంలో పాల్గొన్నాను. ఇళయరాజా పాటలను మూడునాలుగు గంటల్లో కంపోజ్ చేశారు. 'అబ్బనీ తీయని దెబ్బ' పాట ఉదయం ప్రారంభించి మధ్యాహ్నానికి పూర్తయింది, ఒకటిన్నర రోజుల్లో షూట్ చేశాం. కథను మొదట చంద్రమండలంలో అనుకున్నాం, కానీ మానస సరోవరం నమ్మదగినదని ఫిక్స్ చేశాం. రాఘవేంద్రరావు విజయ వాహినీ స్టూడియోలో మానస సరోవరాన్ని అద్భుతంగా సృష్టించారు. ఈ



రీరిలీజ్‌లో శ్రీదేవిని తలచుకుంటూ ఆమెకు అంకితం చేస్తున్నాం. 'దినక్కుతా' పాట షూటింగ్ సమయంలో నాకు తీవ్ర జ్వరం వచ్చింది. నిలబడే శక్తి లేకపోయినా, రిహార్సల్స్ చేయలేకపోయినా షూట్ పూర్తి చేశాను. గుమ్మడి కాయ కొట్టినట్లు తెలిసి కుప్పకూలాను.

# హైడ్రా అంటే కూల్చడమే కాదు

## ఆస్తుల రక్షణ, విపత్తుల నిర్వహణ కూడా..!

రాష్ట్ర ప్రభుత్వం ఒక మంచి ఆలోచనతో హైడ్రాను ఏర్పాటు చేసింది..



2

- హైడ్రా అధికారులను నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా..
- ఓల్డ్ సిటీ అంటే ఒరిజినల్ సిటీ..
- హైడ్రా అంటే పేదల ఇళ్లను కూల్చుతుందని కొంతమంది చిత్రీకరిస్తున్నారు.

## ఎన్ని అప్పులున్నా.. సంక్షేమ పథకాల అమలు

- 'ఆపరేషన్ సింధూర్'పై భారత సైన్యం విజయవంతం
- పాకిస్తాన్‌లో ఉగ్రవాద స్థావరాలపై భారత్ దాడి
- పాకిస్తాన్ ప్రజల అసంతృప్తి, భారత్ పై విమర్శలు



2

### ఉద్యోగం వచ్చిందన్న సంబరం లేకుండా చేస్తోంది

## కాంగ్రెస్ ప్రభుత్వం

వారి జీవితాలతో ఆడుకోవడం శోచనీయం

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



2

## కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో ప్రజలకు చేరువ చేయాలి



2



# ఆపరేషన్ సింధూర్ కొనసాగుతోంది

**100 మంది ఉగ్రవాదుల్ని మట్టుబెట్టాం**

## పాకిస్థాన్ రెచ్చగొడితే వెనక్కి తగ్గేదే లేదు

- ఆపరేషన్ సిందూర్ విజయం ప్రశంసనీయం
- సాయుధ దళాలు పరాక్రమాన్ని అభినందిస్తున్న
- ప్రపంచం మొత్తం భారతదేశం ధైర్యాన్ని చూసింది
- ఈ దాడిలో అమాయకులు చనిపోలేదు
- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యలు


**హైదరాబాద్ మే 09(సిద్దిపేట పవర్):**

ఆపరేషన్ సిందూర్ విజయం ప్రశంసనీయమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మన సాయుధ దళాలు నిన్న తీసుకున్న చర్యకు, వారు ప్రదర్శించిన ధైర్యం, పరాక్రమాన్ని తాను అభినందిస్తున్నట్లు తెలిపారు. ఓ కార్యక్రమంలో మాట్లాడిన రక్షణ మంత్రి పాకిస్థాన్, పీవోకేలోని ఉగ్రవాద శిబిరాలను మన దళాలు ధ్వంసం చేసిన విధానం మనందరికీ గర్వకారణమన్నారు. 'ఆపరేషన్ సిందూర్' ఖచ్చితత్వంతో నిర్వహించారన్నారు. ఈ ఆపరేషన్‌లో 9 ఉగ్రవాద స్థావరాలు ధ్వంసమయ్యాయని.. పెద్ద సంఖ్యలో ఉగ్రవాదులు

...మిగితా 2లో

### కూంబింగ్ ఆపరేషన్‌లో మావోయిస్టుల దాడి

- ల్యాండ్‌మైన్ పేలుడు, ముగ్గురు పోలీసులు మృతి
- తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో ఉద్రిక్తత



2

### రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకపోయినా.. అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తాం..!



2



# ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోంది

మొదటిపేజీ తరువాయి

మరణించారని స్పష్టం చేశారు. ఇందులో ఏ అమాయకుడు కూడా చనిపోలేదని రాజ్‌నాథ్‌సింగ్ పునరుద్ఘాటించారు. మన దళాల వద్ద అద్భుతమైన ఆయుధాలు ఉండటం వల్ల ఇది సాధ్యమైందన్నారు. నిన్న ప్రపంచం మొత్తం భారతదేశం ధైర్యాన్ని చూసిందన్నారు. భారత్ తనను తాను రక్షించుకోవడానికి దాడులు చేసింది. మన సైన్యం అంత్యంత తెగువ చూపిందని కొనియాడారు.

అంతకు ముందు.. ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగించారు. ఈ 'ఆపరేషన్ సిందూర్‌లో కనీసం 100 మంది ఉగ్రవాదులు హతమైనట్లు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. ఈ మేరకు ఆపరేషన్ వివరాలను గురువారం ఢిల్లీలో నిర్వహించిన అఖిలపక్ష భేటీలో వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. పహల్గాంలో అమాయక పౌరులను పొట్టనబెట్టుకున్న ఉగ్రమూకలపై భారత్ ప్రతీకారం తీర్చుకుంది. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తోన్న పాకిస్థాన్‌కు గట్టిగా బదులు చెప్పింది. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులతో విరుచుకుపడింది.

## ఎన్ని అప్పులున్నా.. సంక్షేమ పథకాల అమలు

- **'ఆపరేషన్ సింధూర్' పై భారత సైన్యం విజయవంతం**
- **పాకిస్తాన్‌లో ఉగ్రవాద స్థావరాలపై భారత్ దాడి**
- **పాకిస్తాన్ ప్రజల అసంతృప్తి, భారత్ పై విమర్శలు**

**హైదరాబాద్ మే 09(సిద్దిపేట పవర్):**

ఖమ్మం జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేయనున్న మెడికల్ కళాశాలకు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ, మెడికల్ కళాశాల ఏర్పాటుతో పేదలకు ఉచిత వైద్యం మరింత మెరుగుపడుతుందని అన్నారు. సూపర్ స్పెషాలిటీ వైద్యం కోసం ఇకపై హైదరాబాద్ వరకు వెళ్లాల్సిన అవసరం ఉండదని ఆయన స్పష్టం చేశారు. మెడికల్ కళాశాల కోసం ఇద్దరు మంత్రులు ప్రత్యేకంగా కృషి చేశారని ఆయన కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పేదలు, ప్రజల కోసం పనిచేస్తుందని, పాలకుల కోసం, దొరల కోసం పనిచేసేది కాదని ఆయన తేల్చి చెప్పారు.

రాష్ట్రంలో ప్రస్తుతం 9065 మెడికల్ సీట్లు అందుబాటులో ఉన్నాయని, తమ ప్రభుత్వం 8 కొత్త కళాశాలలు, వాటి భవనాలను మంజూరు చేసిందని భట్టి విక్రమార్క తెలిపారు. వైద్యం, విద్యపై ప్రత్యేక దృష్టి సారించామని ఆయన వెల్లడించారు. 2014 నుంచి పదేళ్ల పాటు తెలంగాణ కోసమే పట్టించుకున్నామని చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం వైద్య విద్య కోసం కేవలం 5950 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని ఆయన విమర్శించారు. అయితే, కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే ఆ మొత్తాన్ని రెట్టింపు చేసి 11482 కోట్లు ఖర్చు చేసిందని ఆయన గణాంకాలతో సహా వివరించారు. వరంగల్‌లో అడ్డగోలుగా మాట్లాడిన కేసీఆర్‌కు ఈ లెక్కలు తెలియాలని ఆయన అన్నారు. గత ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖను గాలికి వదిలేసిందని, ఆరోగ్యశ్రీని కూడా పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 90 లక్షల కుటుంబాలు ప్రయోజనం పొందుతున్నాయని ఆయన గుర్తు చేశారు. గత పాలకులు పేదలను గాలికి వదిలేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని జిల్లాలకు మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేస్తోందని ఆయన చెప్పారు. వైద్యంతో పాటు విద్యకు కూడా తమ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని, రెసిడెన్షియల్ స్కూల్ బిల్లులను గత ప్రభుత్వం పట్టించుకోలేదని, కానీ తాము 58 అంతర్జాతీయ స్థాయి పాఠశాలలకు శంకుస్థాపన చేశామని ఆయన తెలిపారు. పేదలకు 22500 కోట్ల రూపాయలతో 4 లక్షలకు పైగా ఇళ్లను అందిస్తున్నామని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో గత ప్రభుత్వం పదేళ్లు కాలయాపన చేసిందని ఆయన విమర్శించారు.

22 వేల కోట్ల రూపాయల రుణ మాఫీని ఒక్కసారే చేశామని, సీతారామ ప్రాజెక్ట్‌ను గాలికి వదిలేస్తే రాజీవ్ కెనాల్ ద్వారా 100 కోట్లు కేటాయించి నీళ్లందించామని ఆయన చెప్పారు. విలాసవంతమైన జీవితం గడుపుతున్న రాజకీయ పార్టీలు బయటకు వచ్చి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని, రూపాయి రూపాయి పోగేసి ప్రజల కోసం ఖర్చు పెడుతున్నామని ఆయన అన్నారు. ఉద్యోగస్తుల సమస్యలు పరిష్కరించేందుకు అధికారులతో కమిటీ వేశామని ఆయన తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను టీఆర్ఎస్ వక్రీకరించిందని ఆయన ఆరోపించారు. ఒక్క రూపాయి కూడా పన్ను వేయకుండా అభివృద్ధి చేస్తున్నామని రేవంత్ రెడ్డి చెప్పారని ఆయన గుర్తు చేశారు. టీఆర్ఎస్ మాదిరిగా భయపెట్టి పాలన చేయడం తమ ప్రభుత్వ విధానం కాదని, కుంగిపోయే కాళేశ్వరం వంటి ప్రాజెక్ట్‌ల కోసం వ్యయం చేయలేదని ఆయన అన్నారు. లేనిది ఉన్నట్టు, ఉన్నది లేనట్టుగా చేసేది తమ ప్రభుత్వం కాదని ఆయన స్పష్టం చేశారు.

అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వం విద్య, వైద్య రంగాలను విస్మరించిందని విమర్శించారు. ఆర్థిక మంత్రి తల తాకట్టు పెట్టి విద్యా ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన అన్నారు. గత ప్రభుత్వం కొన్ని మెడికల్ కళాశాలలను వదిలేసి పోయిందని, మెడికల్ కళాశాలలకు వెయ్యి కోట్ల రూపాయలు పెండింగ్‌లో పెట్టిందని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం మెడికల్ శాఖను గాడిలో పెడుతోందని ఆయన అన్నారు. విద్యా, వైద్యానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందని, ఖమ్మంలో మెడికల్ కళాశాల అద్భుతంగా నిర్మాణం జరగబోతోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## కూంబింగ్ ఆపరేషన్‌లో మావోయిస్టుల దాడి



**హైదరాబాద్ మే 09(సిద్దిపేట పవర్ ):** తెలంగాణఛత్తీస్‌గఢ్ సరిహద్దులో మరోసారి మావోయిస్టుల ఉనికిని గుర్తుచేసే విషాద ఘటన చోటుచేసుకుంది. ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని దట్టమైన అటవీ ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం జరిగిన ల్యాండ్‌మైన్ పేలుడులో ముగ్గురు పోలీసులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వివరాల్లోకి వెళితే, మావోయిస్టులు ఈ ప్రాంతంలో సంచరిస్తున్నారన్న ఇంటెలిజెన్స్ సమాచారం మేరకు, భద్రతా దళాలు తెల్లవారుజాము నుంచే కూంబింగ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ సమయంలో మావోయిస్టుల తాకిడి ఎదురవ్వగా, ఇరువర్గాల మధ్య తీవ్ర కాల్పులు చోటుచేసుకున్నాయి.

ఈ దాడిని పక్కాగా ప్లాన్ చేసిన మావోయిస్టులు, పోలీసులను ల్యాండ్‌మైన్ ఉన్న ప్రదేశానికి దారి మళ్లించి, అతి తక్కువ సమయంలోనే దాన్ని పేల్చేశారు. పేలుడులో ముగ్గురు పోలీసులకు తీవ్ర గాయాలు కావడంతో, వారు స్పాట్‌లోనే మరణించారు. ఈ ఘటన నేపథ్యంలో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొంది. మరిన్ని వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది. అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలన చేస్తున్నారు. ఈ దాడి మావోయిస్టుల చర్యల్లో తీవ్రతను మరోసారి బయటపెట్టింది.

# హైడ్రా అంటే కూల్చడమే కాదు

- **ఆస్తుల రక్షణ, విపత్తుల నిర్వహణ కూడా..!**
- **రాష్ట్ర ప్రభుత్వం ఒక మంచి ఆలోచనతో హైడ్రాను ఏర్పాటు చేసింది..**
- **హైడ్రా అధికారులను నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా..**
- **ఓల్డ్ సిటీ అంటే ఒరిజినల్ సిటీ..**
- **హైడ్రా అంటే పేదల ఇళ్లను కూల్చుతుందని కొంతమంది చిత్రీకరిస్తున్నారు.**



**హైదరాబాద్ మే 09(సిద్దిపేట పవర్):**

హైదరాబాద్ లోని బుద్ధ భవన్ సెకండ్ బ్లాక్ భవనంలో ఏర్పాటు చేసిన హైడ్రా పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ తర్వాత ఏర్పాటు చేసిన సభలో పాల్గొని, హైడ్రా ఏర్పాటు పట్ల తన అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక మంచి ఆలోచనతో హైడ్రాను ఏర్పాటు చేసిందని, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు ఇది కీలకమైన అడుగు అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన హైడ్రా అధికారులను మనస్ఫూర్తిగా అభినందించారు. అలాగే, దేశ ప్రజలు ఆమోదించిన రాజ్యాంగంలో ఇప్పటివరకు 100కి పైగా సవరణలు చేశామని, ఇది దేశ పరిపాలనలో అవసరమైన మార్పులను సూచించే సంకేతమని అయన అన్నారు. చాలా ముఖ్యమంత్రులు గతంలో సవరణలు చేసి, చట్టాలు రూపొందించారని.. అదే ధోరణిలో ప్రభుత్వ వ్యవస్థల్లో సమన్వయం అవసరమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

ఇక హైదరాబాద్ నగర నిర్మాణం గురించి మాట్లాడుతూ.. నిజాం పాలనలో వరదలు రావడంతో మోక్షగుండం విశ్వేశ్వరయ్య సహకారంతో జంట జలాశయాలు నిర్మించారని, నిజాం పాలనలో ఏర్పడిన గొప్ప నిర్మాణాలు నేటికీ నిలిచివున్నాయన్నారు. కానీ, మనం ఇప్పుడు పాతదాన్ని వదిలేసి కొత్త ప్రాంతాల వైపు వెళ్తున్నామని.. "ఓల్డ్ సిటీ అంటే.. ఒరిజినల్ సిటీ" అని, దానిపై మనం బాధ్యత వహించాలని అన్నారు. అలాగే హైడ్రా గురించి అపోహలు పెంచుతున్న కొందరిపై సీఎం ఘాటు వ్యాఖ్యలు చేశారు. "హైడ్రా అంటే కేవలం కూల్చడమే కాదు. అది ఆస్తుల రక్షణ, విపత్తుల సమయంలో స్పందించే ఒక వ్యవస్థ" అని అన్నారు. వర్షాకాలంలో ఇళ్లలోకి నీళ్లు ప్రవహించి ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. అప్పట్లో వారికి రూ. 10వేలు ఇచ్చారు.. కానీ, వారి ఆస్తులు లక్షల్లో కోల్పోయారు.. ఇది మన దౌర్భాగ్యం అని అన్నారు.

అలాగే చెరువులు, నాలాల కబ్జా గురించి మాట్లాడుతూ.. నగరంలోని చెరువులు, నాలాలు పూర్తిగా ఆక్రమించబడ్డాయి. 'లేక్ వ్యూ' పేరుతో చెరువుల్లో ఇళ్లు కడుతున్నారు. ఇటువంటి ఆక్రమణలే వరదలకు కారణం అవుతున్నాయని అన్నారు. "మూసీ నది మనకు వరం" అని వ్యాఖ్యానించిన సీఎం, సబర్మతి, యమునాలను పునరుద్ధరించినట్లే, మూసీ నదిని కూడా పునరుద్ధరించుకోవచ్చు. ఇందులో తప్పేమీ లేదు. ప్రకృతి పరిరక్షణకు హైడ్రా అవసరం అని అన్నారు. అలాగే రియల్ ఎస్టేట్ అభివృద్ధిపై వచ్చిన విమర్శలకు సమాధానమిచ్చిన సీఎం.. 400 ఎకరాల్లో ఐటీ కంపెనీ ఏర్పాటు చేయాలని అనుకుంటే, అది ప్రకృతిని దెబ్బతీయడమంటున్నారు. కానీ, నిజంగా రియల్ ఎస్టేట్ అభివృద్ధి కావాలంటే ప్రకృతిని పరిరక్షించాల్సిందే అన్నారు చివరిగా హైడ్రా మీద నిందలు మోపుతున్న వారిని పట్టించుకోనని స్పష్టం చేసిన సీఎం, ప్రకృతి మీద మన బాధ్యతను గుర్తించి, సమన్వయం ఉన్న పరిపాలన ద్వారా ప్రజలకు సేవ చేయడమే హైడ్రా లక్ష్యం అని వ్యాఖ్యానించారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో ప్రజలకు చేరువ చేయాలి



**హైదరాబాద్ మే 09(సిద్దిపేట పవర్):**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో ప్రజలకు చేరువ చేయాలని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అధ్యక్షతన కలెక్టరేట్ లో నిర్వహించడం నిర్వహించారు. ఈ దిశ సమావేశానికి ఎంపీ మాధవ నేని రఘునందన్ రావు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి తో కలిసి ఎంపీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్య, వైద్యం, వ్యవసాయం పరిశ్రమలు, పౌరసరఫరాల, ప్లానింగ్, సంక్షేమ, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్, ఆర్ అండ్ బి, నేషనల్ హైవే ,గ్రామీణ అభివృద్ధి, శాఖల అభివృద్ధి కార్యక్రమాల లక్ష్యాలు క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యలపై సుదీర్ఘంగా ఎం.పీ సమీక్షించారు. ముందుగా గత దిశ సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలపై అధికారులను ప్రశ్నలు సమాధానాలు రూపంలో అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ పథకాలు జిల్లాలో ప్రజలకు అందజేయడంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని, ప్రతి పథకానికి సంబంధించి విస్తృత ప్రచారం కల్పించి ప్రజలలో అవగాహన పెంపొందించి పథకాలు అందేలా చూడాలన్నారు. విద్యాశాఖ ద్వారా ప్రభుత్వ బాలికల పాఠశాలలో మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టి, ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు, ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రత్యేక క్లినిక్ చేయడానికి క్లీనింగ్ యంత్రాన్ని ప్రయోగాత్మకంగా మన జిల్లాకు మంజూరు చేస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. మన ఊరు మనబడి కార్యక్రమం కింద చేపట్టి పూర్తి చేసిన పనులకు గాను కాంట్రాక్టర్లకు నిధులు మంజూరు కాలేదని ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి ఎంపీ తీసుకురాగా ఉన్నతాధికారులతో సంప్రదించి సమస్య పరిష్కార దిశగా పనిచేస్తామని హామీ ఇచ్చారు.

ఎంపీ నిధుల నుంచి మండలాల్లో ప్రతి మండలానికి 02 అంగన్వాడి సెంటర్స్ మంజూరు చేయడం జరిగిందని వివరాలు గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా సబ్ సెంటర్స్ 20 లక్షల వ్యయంతో నిర్మించి తలపెట్టిన టెండర్ దశలో ఉన్న వాటికి 20 లక్షల వ్యయం సరిపోవటం లేదని అదనపు నిధుల కోసం కేంద్ర ప్రభుత్వం ద్వారా చర్యలు తీసుకుంటామన్నారు. మెదక్ మెడికల్ కాలేజీ కి ఫ్యాకల్టీ.. ఇన్ఫ్రాస్ట్రక్చర్, లప్రో స్కోపీ కావాలని ఈ సమావేశంలో మెడికల్ సూపరింటెండెంట్ ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. నర్సాపూర్ గుమ్మడిదల 4 లైన్ల రోడ్ 2025 26 లో మంజూరు అవుతుందని తెలిపారు.

వ్యవసాయ మార్కెటింగ్ కమిటీలు జిల్లాలో పత్తి కొనుగోలు, సన్ఫ్లవర్ కొనుగోలు మార్కెటింగ్, సంబంధిత విషయాలు, వడ్ల కొనుగోలు నిర్వహణ రైతుల అకౌంట్లో 48 గంటల్లో డబ్బులు జమ విషయాలు వ్యవసాయ, మార్కెటింగ్ అధికారుల ద్వారా ఆరా తీశారు. జిల్లా వ్యవసాయ శాఖ ద్వారా ఆర్గానిక్ ఫామింగ్, వ్యవసాయ పనిముట్లు పై రైతులు మొగ్గు చూపేలా అవగాహన సదస్సుల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని ఎంపీ ఆదేశించారు. మార్కెటింగ్ కమిటీలు, నాబార్డ్ గోదాము వివరాలపై సుదీర్ఘ వివరణ ఇవ్వాలని అన్నారు. జిల్లా పౌరసరఫరాల శాఖ ద్వారా రేషన్ కార్డుల వివరాలు రేషన్ కార్డు లబ్ధిదారులకు పారదర్శకంగా సన్న బియ్యం సరఫరా, రైస్ మిల్లులో తనిఖీ వివరాలు పిడిఎస్ బియ్యం అమ్ముకున్న విషయంలో కేసు నమోదు మిల్లులను సీజ్ చేయడం సంబంధిత విషయాలను సుదీర్ఘంగా చర్చించారు.

ప్రధానమంత్రి సిరీస్ పథకం అమలు మంజూరైన నిధులు, లైబ్రరీ, పిల్లలకు విజ్ఞాన విహార యాత్రలకు వెచ్చించిన అంశాలను వాటిపై చర్చించారు. జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా పీఎం విశ్వకర్మ పథకం సమర్థవంతంగా అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. నేషనల్ హైవే ద్వారా చేపట్టిన మెదక్ సిద్దిపేట రోడ్డు, స్టేజ్ వన్ ఫారెస్ట్ క్లియరెన్స్ విషయంలో నేషనల్ హైవే, ఫారెస్ట్ అధికారుల సమన్వయంతో ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గుమ్మడిదలహ నర్సాపూర్ మెదక్ నేషనల్ హైవే 765 డి సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా సంక్షేమ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను జిల్లాలో అంగన్వాడి సెంటర్స్ ద్వారా చిన్న పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నామని బాల్య వివాహాలను నిర్మూలించడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. సుకన్య సమృద్ధి యోజన పథకం 40 నందిని ఎన్రోల్మెంట్ చేయడం జరిగిందని, ఐసిడిఎస్ టీచర్ల ద్వారా పదవ తరగతిలో పాసైన విద్యార్థినీ విద్యార్థులను ఇంటర్మీడియట్ లో జాయిన్ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సంక్షేమ శాఖ అధికారి హైమావతి ఎంపీకి వివరించగా అంగన్వాడీలను సమర్థవంతంగా నిర్వహిస్తూ బలోపేతం చేసే దిశగా ముందుకు పోవాలన్నారు.

జిల్లా పంచాయతీ అధికారి ద్వారా ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజనతో మోడల్ సోలార్ గ్రామాన్ని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా స్థాయి కమిటీ చర్చించి తద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. 5,000 మంది పాపులేషన్ ఉన్న గ్రామ పంచాయతీని గుర్తించి, ఆ గ్రామంలో ప్రతి ఇంటికి సోలార్ పవర్ ఏర్పాటు చేయడంతో పాటు, వీధిలైట్లు కూడా సోలార్ తో వెలిగే విధంగా చూడటం ఈ పథకం ముఖ్య ఉద్దేశం అని జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య వివరించాడు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన అనేది భారతదేశంలోని గృహాలకు ఉచిత విద్యుత్తును అందించడం లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వ పథకం.

ఈ పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫిబ్రవరి 15, 2024న ప్రారంభించారు. ఈ పథకం కింద, గృహాలకు వారి పైకప్పులపై సౌర ఫలకాలను ఏర్పాటు చేసుకోవడానికి సబ్సిడీని అందిస్తారని సమర్థ నిర్వహణకు తగిన సూచనలు చేశారు. విద్యుత్ శాఖ ద్వారా ఇంటిగ్రేటెడ్ పవర్ డెవలప్మెంట్ పథకం అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఇరిగేషన్ శాఖ ద్వారా ట్రిబుల్ ఆర్ పథకం అమలు, మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరా , భూగర్భ జల శాఖ ద్వారా ప్రస్తుతం ఉన్న భూగర్భ జలాల పరిస్థితి, గ్రౌండ్ వాటర్ తగ్గకుండా తీసుకోవాల్సిన చర్యలు, అన్ని ఇండ్లలో ఇంకుడు గుంతల నిర్మాణం ప్రజలను ప్రోత్సహించాలని తెలిపారు.

జిల్లాలో మున్సిపాలిటీల పనితీరు శానిటేషన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం తదితర విషయాలపై సమావేశాల ద్వారా చర్చించుకుని చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. దిశ సమావేశంలో చర్చించిన అంశాలపై అధికారులతో సమావేశాలు నిర్వహించుకుని కేంద్ర అభివృద్ధి పథకాల కార్యక్రమాల పురోగతిపై చర్యలు తీసుకుంటామన్నారు. 10 వ తరగతి లో మంచి రిజల్ట్ వచ్చిందని, బాల్య వివాహాలను, డ్రాప్ అవుట్లను అరికట్టేందుకు పదవ తరగతి పాస్ అయిన పిల్లలను ఇంటర్మీడియట్ లో జాయిన్ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ భుజంగరావు, డి ఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, ఎఫ్బి ఎం డైరెక్టర్ సురేష్ బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగం వచ్చిందన్న సంబరం లేకుండా చేస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం

- **వారి జీవితాలతో ఆడుకోవడం శోచనీయం**
- **మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు**

**హైదరాబాద్ మే 09(సిద్దిపేట పవర్):**



కాంగ్రెస్ ప్రభుత్వం పై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మండిపడ్డారు. ఇరిగేషన్ శాఖలో 224 ఏఈ, 199 జెటివోలుగా ఎంపికైన అభ్యర్థుల పరిస్థితిని వివరిస్తూప్రభుత్వంపై ఎక్స్ వేదికగా ఫైర్ అయ్యారు. దేవుడు వరమిచ్చినా.. పూజారి వరమివ్వని చందంగా ఉంది ఇరిగేషన్ శాఖలో 224 ఏఈ, 199 జెటివోలుగా ఎంపికైన అభ్యర్థుల పరిస్థితి అని ఎద్దేవా చేశారు.కష్టపడి చదివి ఉద్యోగం సాధించిన సంబురం లేకుండా చేస్తున్నది దుర్మార్గ కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. పది రోజుల్లో ఐదు సార్లు నియామక పత్రాల అందజేత కార్యక్రమాన్ని వాయిదా వేసి, వారి జీవితాలతో ఆడుకోవడం శోచనీయమని విమర్శించారు. కొండంత సంతోషంతో హైదరాబాద్‌కు రావడం, నిరాశతో వెనుతిరిగి పోవడం విద్యార్థుల వంతు అవుతుందని తెలిపారు. పెళ్ళి పేరు చెప్పి, పదో తరగతి ఫలితాలు వాయిదా వేయడం, పూటకో కారణం చెబుతూ, నియామక పత్రాలు అందజేయకుండా తిప్పి పంపడం ఈ ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి అలవాటుగా మారిందన్నారు. ప్రచార ఆర్భాటం పక్కన పెట్టి, ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు వెంటనే నియామక పత్రాలు అందించాలని రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేక పోయినా.. సంక్షేమ పథకాలను అమలు చేస్తాం..!

**నల్లగొండ మే 09(సిద్దిపేట పవర్):**

జిల్లా నకిరేకల్ MPDO కార్యాలయంలో ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్ రెడ్డి, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, మందుల సామేలు, బత్తుల లక్ష్మారెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేకపోయినా ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సన్న బియ్యంతో పాటు, అన్ని సంక్షేమ పథకాలను అమలు చేయడంలో మేము వెనుకడుగు వేయము అని ఆయన పేర్కొన్నారు.

అలాగే భూభారతి చట్టంపై మాట్లాడిన మంత్రి.. ఇది గ్రామాల్లో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కీలకమైందని, దేశానికే ఇది ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. జూన్ 2వ తేదీ నుంచి రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకు వచ్చి భూ సమస్యలు పరిష్కరించనున్నారని వెల్లడించారు. అలాగే, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు పార్టీ, కులం, మతం అనే అర్హతలు అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకాలు అందుతాయని ఆయన అన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసం పెంచుకుంటున్నారని, ఇక నుంచి జరగబోయే ప్రతి ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఖాయం అని అన్నారు.





# మీడియాపై కక్ష సాధింపులు ఇకనైనా మానుకోవాలి!!

**అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపిన జర్నలిస్టులు**

**సిద్ధిపేట పవర్:**

ఏపీలో కూటమి ప్రభుత్వం, పోలీసుల తీరుపై జర్నలిస్టు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ప్రతికా స్వేచ్ఛపై ఉక్కుపాదం మోపుతున్న చంద్రబాబు సర్కారు వైఖరిని తీవ్రంగా తప్పుబట్టాయి. సాక్షి మీడియాపై కక్ష సాధింపు చర్యలను నిరసిస్తూ జర్నలిస్టులు ఆందోళనలు చేపట్టారు. ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి ఇంట్లో పోలీసులు సోదాలు చేయడాన్ని ఖండిస్తూ సిద్దిపేట జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద జర్నలిస్టులు నిరసన తెలియజేశారు. జర్నలిస్టు మాట్లాడుతూ మీడియాపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలనీ అన్నారు.





## నేడు హిందూ జాగృతి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ.

**సిద్దిపేట పవర్:**

ఆపరేషన్ సిందూర్ కు సంఘీభావంగా శుక్రవారం (తేదీ: 09052025) సాయంత్రం 5.30 గంటలకు హిందూ జాగృతి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నాము. సిద్ధిపేట పట్టణంలో అన్ని వర్గాల ప్రజలు, కార్మిక, కర్షక సంఘాల ప్రతినిధులు , దేశాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరు. శత్రు దేశం పై విరుచుకుపడుతున్న భారత త్రివిధ దళాల మనమందరం సంఘీభావం తెలపాలి. ఈ విపత్తు సమయంలో భారతీయులందరం ఏకతాటి పైకి రావాల్సిన అవసరం ఉంది. ఈ ర్యాలీ శివాజీ చౌక్ మీదుగా ప్రారంభమై .. గాంధీ , లాల్ కమాన్ , శుభోదయ స్కూల్, అంబేడ్కర్ చౌక్ మీదుగా తిరిగి శివాజీ చౌక్ కు చేరుకుంటుంది.ఈ కార్యక్రమములో స్థానికులు పలు సేవా సంస్థల ప్రతినిధులు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.



## సిద్ధిపేటలో సారీ ఫంక్షన్ కు హాజరైన మైనంపల్లి!!

**సిద్దిపేట పవర్:**

సిద్ది పేట లో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి మనుమరాలు సారి ఫంక్షన్కు హాజరైన మైనంపల్లి హనుమంతరావు , సిద్ది పేట కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజల హరికృష్ణ .





# జగదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2025-26 కు అడ్మిషన్లు ప్రారంభం

- ప్రిన్సిపల్ బాణోతు రాజన్న నాయక్
- మీ బిడ్డ బంగారు భవిష్యత్తుకు-మా భరోసా
- మరో రెండు నూతన కోర్సులు ప్రారంభం
- జగదేవపూర్ లో కార్పొరేట్ కళాశాలకు దీటుగా విద్యాబోధన

**సిద్దిపేట పవర్ గజ్వేల్ టౌన్**

జగదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 202526 సంవత్సరానికి మే012025 నుండి అడ్మిషన్లు ప్రారంభమయ్యానీ అని కళాశాల ప్రిన్సిపాల్ బాణోతు రాజన్న నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిసర గ్రామాల పదవ తరగతి పాసైన విద్యార్థులు తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియపరుస్తూ మా ప్రభుత్వ కళాశాలలో బై.పి.సి ,ఎం.పీ.సీ, సి.ఇ.సి ,హెచ్.ఈ.సి ఒకేషనల్ ఈ.టీ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ ఇంగ్లీష్ తెలుగు మీడియలలో కలదు. అదేవిధంగా మండల పరిసర విద్యార్థిని విద్యార్థులకు మరో తీపి కబురు ఈ విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ కళాశాలలో నూతనంగా ఎం.ఇ.సి తెలుగు ఇంగ్లీష్ మీడియలతో పాటు ఒకేషనల్ లో ఎం.పి.హెచ్. డబ్ల్యు ఎం హెచ్ పి డబ్ల్యూ పారామెడికల్ కోర్స్ కోర్సులను ప్రారంభించుకోబోతున్నామని చక్కటి క్రమశిక్షణతో జవాబు దారిగా బాధ్యతతో ప్రతి విద్యార్థి పైన ప్రత్యేకించి అమ్మాయిలపై ప్రత్యేక చొరవ చూపించి కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా అనుభవిజ్ఞులైన అధ్యాపకులచే విద్యాబోధనను అందిస్తూ నిరంతర అధ్యాపకుల పర్యవేక్షణలో విద్యార్థులను వారి తల్లిదండ్రులను ప్రోత్సహిస్తూ నాణ్యమైన విద్యను అందించుటకు పక్కా ప్రణాళికతో ముందుకు కొనసాగుతున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థి వారి తల్లిదండ్రులు అడ్మిషన్ల విషయంలో బాగా ఆలోచించి అపార అనుభవిజ్ఞులైన రెగ్యులర్ అధ్యాపకులు కలిగిన ప్రభుత్వ జూనియర్ కళాశాల



జగదేవపూర్ లో విద్యార్థి అభీష్టం మేరకు నచ్చిన గ్రూపులో మీడియంలో అడ్మిషన్లు పొందే గొప్ప అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు.



## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణి చేసిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంటా నర్సారెడ్డి

- ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవ్ రెడ్డి
- గజ్వేల్ ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి

**సిద్దిపేట పవర్ గజ్వేల్ టౌన్ :** జగదేవపూర్ మండల కేంద్రంలోనీ స్థానిక రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి చెక్కులను డిప్యూటీ ఎమ్మార్వో రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధులు గా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంటా నర్సారెడ్డి ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి గజ్వేల్ ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి హాజరయ్యారు.వారి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అమలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాలకు నిరుపేదల అభివృద్ధి లక్ష్యమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేసిరెడ్డి రవీందర్ రెడ్డి చెరుకు లక్ష్మారెడ్డి జిల్లా యూత్ నాయకులు చిలుకూరి మహేందర్ రెడ్డి ఇటిక్యాల సుధాకర్ రెడ్డి కుక్కునూరు నరేష్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేశ సార్వభౌమత్వానికి భంగం కలిగిస్తే దేశ పొలిమేర వరకు తరిమికొడతాం

**ఎంపీ రఘునందన్ రావు.**

**సిద్దిపేట పవర్**

దేశ సమైక్యతకు, సైనికులా ఆత్మ స్థైర్యానికి భంగం కలిగిస్తే సహించేది లేదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం ఆయన బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ కలిసి విలేకరులతో మాట్లాడారు. పాకిస్తాన్ దేశంపై దాడికి ప్రయత్నిస్తే సైన్యం ధీటుగా బదులిచ్చారని అన్నారు. దేశ గగనతలంలోకి ప్రవేశించడం గగనమనే విధంగా సైనికులు ప్రహారకాస్తూ దాడులను తిప్పికొడుతున్నారని తెలిపారు. ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్ పేరిట సైన్యం విరోచిత పోరాటానికి భంగం కలిగేలా వ్యాఖ్యలు చేసిన, వార్తలు ప్రచురించిన, సోషల్ మీడియా వేదికగా వెల్లడించిన సహించేది లేదన్నారు. ఆపరేషన్ సిందూర్ భారత మాత నుదుట సింధూరమేనని భారత మహిళల నుదిటి సిందూరమేనని తెలిపారు. దేశ సార్వభౌమత్వానికి భంగం కలిగిస్తే దేశ పొలిమేర వరకు తరిమికొడుతామన్నారు. పహల్గాంలో ఉగ్రవాదులకు అండగా నిలిచిన వారికి తగిన గుణపాఠం తప్పదన్నారు. యుద్ధ సమయంలో సైన్యాన్ని తక్కువ చేసి చూపించడం సరికాదన్నారు. సమావేశంలో బీజేపీ నాయకులు బాసంగారి వెంకట్, కొత్తపల్లి వేణు బిజెపి నాయకులు పాల్గొన్నారు.






## నాయకుడా నూరేళ్లు వర్ధిల్లు

- ఉపాధి కూలీల మధ్యల పుట్టిన రోజు వేడుకలు జరిపిన కాంగ్రెస్ నేతలు
- కూలీలకు సల్ల ప్యాకెట్లు పంపిణీ చేసిన అజ్జు యాదవ్

**సిద్దిపేట పవర్:**

సిద్ది పేట జిల్లా చిన్నకోడూరు మండలం చెర్లఅంకిరెడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు తన అభిమాన నాయకుడు శ్రీw పొన్నం ప్రభాకర్ గారి 58 వ పుట్టిన రోజు సందర్భంగా వారిపై అభిమానంతో సిద్ది పేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజ్జు యాదవ్ కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఉపాధి కూలీలకు సల్ల ప్యాకెట్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా సల్ల ప్యాకెట్లు తీసుకున్న ఉపాధి హామీ కూలీలు మంత్రి పొన్నం ప్రభాకర్ ను నాయకుడా నిండు నూరేళ్లు వర్ధిల్లు అంటూ దీవించారు, తన వద్దకు వచ్చే వారందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకొని తీర్చే మంత్రి మాకు అందుబాటులో ఉండడం చాలా సంతోషమని అన్నారు. అలాగే సిద్దిపేట బస్టాండ్ లో మా గ్రామం పేరు ఒక ప్లాట్ ఫారంపై ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయమని గుర్తు



చేసుకున్నారు.

అనంతరం హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన సిద్ది పేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజ్జు యాదవ్ మరియు కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి చిక్కుడు అనిల్ కుమార్,చిన్నకోడూరు మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చింతల రాజు యాదవ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు చింతల రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భైరోజు రమేష్ చారి, గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, రాజబోయిన మల్లేశం యాదవ్, కూన సంతోష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.





## మరుగున పడిపోయిన కాశీ విశ్వనాథ స్వామి దేవాలయం

**దమ్మిడి ఆదాయం లేక దాతల రాక కోసం ఎదురుచూస్తున్న కాశీ విశ్వనాథుడు**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ ఏప్రిల్ 8**ఒకప్పుడు అగ్గి గుండాలు బండ్ల బోనాలతో ఊరేగింపు గా తిరిగి గ్రామంలో రథ మహోత్సవం ఘనంగా నిర్వహించి ఇక్కడున్నటువంటి రైతులు ప్రజలు వారి వారి బంధువులను (3) రోజులుగా ఈ కాశీ విశ్వనాథ జాతరకు పిలుచుకొని విందు భోజనాలు పెట్టించి జాతర చూపించి చిన్నపిల్లలకు బచ్చీస పేర్లు మెడలో వేసి ఆనందోత్సవాలతో చేసుకున్నటువంటి ఆనాటి కాశీ విశ్వనాధుని జాతర నేడు వెలవెలబోతుంది రథాన్ని గ్రామంలో తింపడానికి గ్రామంలో ఉన్నటువంటి నాయకులు కరువైపోయారు పురాతన ఆలయాలను పరిరక్షించు కోవడం మన హక్కు ఎన్ని కొత్తగా దేవాలయాలు వచ్చిన మన పెద్దలు మన పూర్వీకులు చూపెట్టినటువంటి మార్గదర్శకాలను మనం ఆచరించాల్సిన అవసరం ఉన్నది రేపు జరిగే కాశీ విశ్వనాథ రథ మహోత్సవానికి దుబ్బాక పట్టణ ప్రజలు నాయకులు యువకులు మహిళ మూర్తులు అందరు కూడా పెద్ద ఎత్తున పాల్గొని మన దుబ్బాక కాశీ విశ్వనాథ రథోత్సవ కార్యక్రమంలో మన పట్టణానికి పూర్వవైభవం చేయగలరని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం

## రేపు సిద్ధిపేటలో నవగ్రహ హనుమాన్ హోమం

**సిద్దిపేట:-**

రేపు( శనివారం) సిద్దిపేటలోని సంతోషిమాత దేవాలయంలో నవగ్రహ హనుమాన్, హోమం, హవనం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా హనుమాన్ మాల రూపకర్త శ్రీ శ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ వారి అస్తములచే ఏకాదశ హనుమాన్(11) రోజుల మాల కార్యక్రమం తో పాటు లోకకల్యాణార్థం విశ్వ శాంతర్ధ్యం, 160వ అష్టోత్తర శతకండాత్మక 108 కుండలచే సామూహిక నవగ్రహ హనుమాన్ హోమం నిర్వహించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు పూర్ణాహుతి నిర్వహించడంతోపాటు అనంతరం హనుమాన్ మాలాదరణ స్వాములకు భిక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.







# ప్రత్యర్థి పాక్ పై భారత ఆర్మీ విజయం సాధించాలి!

- భారత ఆర్మీ బాగుండాలని ప్రత్యేక పూజలు చేసిన హనుమాన్ స్వాములు!
- జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్

**సిద్దిపేట పవర్, చిన్నకోడూర్ న్యూస్**

భారత ఆర్మీకి ఎలాంటి ఆపద సంభవించద్దని ప్రత్యర్థి దేశమైన పాకిస్తాన్ పైన విజయం సాధించాలని భారత ప్రజలు సుభిక్షంగా ఉండాలని శేరిపల్లి ఆంజనేయ స్వామి దేవస్థానంలో హనుమాన్ స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని గురుస్వామి బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే శ్రీ హరీష్ రావు ఆదేశాల మేరకు గురువారం రోజు హనుమాన్ స్వాములతో కలిసి జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ సేరిపెల్లి వీరాంజనేయ స్వామి దేవస్థానంలో భారత ఆర్మీ కోసం భారత ప్రజల కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చిన నాటి నుండి భారత్ నుండి పాకిస్తాన్ విడిపోయి భారత్ పైన దాడులకు పాల్పడుతూ భారత అమాయక ప్రజలను పొట్టని పెట్టుకుంటూ భారత ఆర్మీ పై దొంగ చాటున దాడులు చేస్తూ వస్తున్నారని మొన్నటికి మొన్న పైల్గంలో అమాయక ప్రజలైన 26 మందిని పాకిస్తాన్ ఉగ్రవాదులు పొట్టన పెట్టుకున్నారని మరి దానికి దీటుగా ఆపరేషన్ సింధూర్ భారత ప్రభుత్వం చేపట్టి ఆర్మీ విజయం సాధించిందని మునుముందు భారత ఆర్మీ ఇలాంటి విజయాలు ఎన్నో సాధించాలని విజయ సాధనలో భారత ఆర్మీకి ఎలాంటి హాని జరగకూడదని భారత ఆర్మీకి ఆంజనేయ స్వామితో పాటుగా దేవుని అందరూ అండగా ఉండి భారత ఆర్మీ ని భారత ప్రజలను రక్షించాలని అదేవిధంగా ఉగ్రవాద దాడిలో అసువులు బాసిన భారత ప్రజలు ఆర్మీ జవాన్లు మరి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఈ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లుగా ఆయన అన్నారు భారత ప్రభుత్వం పాకిస్తాన్ పైన ఎలాంటి చర్యలు తీసుకున్న హనుమాన్ భక్తులుగా భారతదేశ పౌరులుగా స్వాగతిస్తూ మద్దతునిస్తామని టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తగా హనుమాన్ భక్తులుగా యుద్ధంలో సైతం పాల్గొనడానికి సిద్ధమని అన్నారు జైశ్రీరామ్ ఇట్టి కార్యక్రమంలో దయ్యాల పవన్ కనుగుల శ్రీనివాస్ మోహన్ నాగరాజు రాకేష్ పంతులు చంద్రారెడ్డి మరియు హనుమాన్ స్వాములు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణి చేసిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంటా నర్సారెడ్డి

- ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవ్ రెడ్డి
- గజ్వేల్ ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి

**సిద్దిపేట పవర్ గజ్వేల్ టౌన్ :** జగదేవపూర్ మండల కేంద్రంలోనీ స్థానిక రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి చెక్కులను డిప్యూటీ ఎమ్మార్వో రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధులు గా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంటా నర్సారెడ్డి ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి గజ్వేల్ ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి హాజరయ్యారు.వారి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అమలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాలకు నిరుపేదల అభివృద్ధి లక్ష్యమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేసిరెడ్డి రవీందర్ రెడ్డి చెరుకు లక్ష్మారెడ్డి జిల్లా యూత్ నాయకులు చిలుకూరి మహేందర్ రెడ్డి ఇటిక్యాల సుధాకర్ రెడ్డి కుక్కునూరు నరేష్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# బీసీ వెల్ఫేర్ లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులకు ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్







**సిద్దిపేట పవర్, సిద్దిపేట:** విద్యార్థులకు నాణ్యమైన విద్య వసతి అందించడానికి విశేష కృషి చేస్తున్నరాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ల నియామకంలో కీలకమైన అడుగు వేసింది. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి నాణ్యమైన విద్య మరియు వసతి సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని నిరూపించింది. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ను ఎంపిక చేసి వాళ్ళకు నియామక పత్రాలు ఇవ్వడం ఆనందదాయకం. హాస్టల్ లో ఉండే పేద విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఇది నిదర్శనం. ప్రస్తుతం బీసీ వెల్ఫేర్ లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్ 2 లో ఉన్నవారు 485 మంది. కాగా టీజీపీఎస్సీ ద్వారా నూట నలభై పోస్టులు శాంక్షన్ చేయగా వారికి పరీక్ష నిర్వహించి ఎంపిక చేశారు. అయితే వారిలో 8 మంది హైకోర్టుకు వెళ్లిన పోస్టింగ్ పెండింగ్ లో ఉంది. 132 మంది లో ఈరోజు 121 మందికి నియామక పత్రాలు మంత్రి గారి చేతుల మీదుగా అందజేస్తున్నారు. 11 మంది అభ్యర్థులు వివిధ కారణాలవల్ల ఈరోజు హాజరు కాలేకపోయారు. బీసీ సంక్షేమ శాఖలో పనిచేస్తున్న మొత్తం హాస్టల్స్ 703. ఇందులో ప్రీ మెట్రిక్ హాస్టల్స్ 390, పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ 313. ప్రీ మెట్రిక్ హాస్టల్ లో 32,161 మంది, పోస్ట్ మెట్రిక్ హాస్టల్ లో 40, 639 మంది విద్యార్థులకు భోజన, వసతి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. మూడో తరగతి నుంచి ఏడో తరగతి వరకు 1330 రూపాయలు, 8వ తరగతి నుంచి పదో తరగతి వరకు 1540 ఒక్కో విద్యార్థికి ప్రభుత్వం చెల్లిస్తుంది. అదేవిధంగా పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు నెలకు 2000 రూపాయలను కేటాయించింది. భోజనము వసతి సదుపాయాలతో పాటు ప్రతి విద్యార్థి బెడ్ షీట్స్, కార్పెట్, యూనిఫామ్, లాంగ్ అండ్ షార్ట్ నోట్ బుక్స్, రికార్డ్ బుక్స్, గ్రాఫ్ బుక్స్ అందిస్తున్నారు.

# సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డి పై పోలీసులదాడి సరికాదు

**కౌడిపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పోలీసుపై తహసిల్దార్ కు ఫిర్యాదు**

**కౌడిపల్లి సిద్దిపేట పవర్ ప్రతినిధి:** విజయవాడలో సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంటిపై ఏపీ పోలీసులు దాడి చేసి భయభ్రాంతులకు గురి చేయడం సరికాదని కౌడిపల్లి ప్రెస్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. గురువారం కౌడిపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏపీ పోలీసుల తీరుపై డిప్యూటీ తహసిల్దార్ జహీర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కౌడిపల్లి ప్రెస్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ ఏపీలో జరుగుతున్న అప్రజాస్వామిక, అనాగరిక పాలనపై సాక్షి దినపత్రికలో నిజాలను నిర్భయంగా రాస్తు ప్రజలకు తెలియజేస్తున్నందుకు అక్కడ ప్రభుత్వం జీర్ణించుకోలేక పోతుందన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకొని సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంటిపై పోలీసులు దాడులు చేసి కుటుంబ సభ్యుల భయభ్రాంతులకు గురి చేయడం



సరికాదు. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా తనిఖీల పేరుతో జర్నలిస్టులను భయపెట్టాలని చూస్తే సహించేది లేదన్నారు. జర్నలిస్టులపై పోలీసుల వేధింపులు ఆపకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రతినిధులు మల్లేష్, కుమార్, సుభాష్‌గౌడ్, రవి గౌడ్, శేఖర్ గౌడ్, శరత్, ప్రశాంత్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ టి పి లపై కమిషనర్లకు వర్క్ షాప్

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి మే:08** కమీషనర్, డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో ఎస్ టి పి లపై కమీషనర్లకు వర్క్ షాప్ నిర్వహించడం జరిగినది. ఇట్టి వర్క్ షాప్ లో గజ్వేల్‌ప్రజ్ఞాపూర్ ఎస్ టి పి (సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్) లకు నీటి శుద్ధికారణ విషయంలో త్రి స్టార్ రేటింగ్ ఇవ్వడం జరిగినది. తదనంతరం కోకపేట లోగల ఎస్ టి పి కు సందర్శించడం జరిగినది. ఇంకా మెరుగైన నీటి శుద్ధికారణ చేయటకు మెరుగుపరచాలని అవగాహన ఇవ్వడం జరిగినది. ఇట్టి వర్క్ షాప్ లో కమీషనర్ గోల్కొండ నర్సయ్య , ఏఈఈ మహేష్ పాల్గొనడం జరిగినది.



# ఘనంగా పుట్టినరోజు వేడుకలు

**సిద్దిపేట పవర్ చేర్యాల 8 మే** రాష్ట్ర మంత్రి వర్యులు BC సంక్షేమ శాఖ మరియు రొడ్డురవాణా శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ పుట్టిన రోజు సందర్భంగా చేర్యాల పట్టణంలో చేర్యాల మాజీ ZPTC కొమ్ము నర్సింగరావు గారి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా మాట్లాడుతూ జిల్లా మంత్రివర్యులుగా ఈ ప్రాంతంపై పూర్తిగా అవగాహన ఉన్నందున గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో పూర్తిగా అభివృద్ధికి దూరంగా ఉన్న చేర్యాల ప్రాంతం పైన అభివృద్ధి కార్యక్రమాల్లో చేర్యాల ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేలా మీ సహకారం ఉండాలని కోరినారు ఈ కార్యక్రమంలో. చేర్యాల మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాటం మల్లేశం. మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఆది శ్రీనివాస. మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండి కాజా. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒగ్గు మల్లేశం వెలగల దుర్గయ్య బుట్టి యాదగిరి. పోతుగంటి ప్రసాద్ గౌడ్. తాటిపాముల పరిసరాములు గౌడ్. బేర్కారి శ్రీనివాస్ పోలోజు ఆంజనేయులు తుమ్మ కుమార్ చింతల రవి చింతల రాజు పండుగ వెంకటేష్ చింతల బాలరాజ్ దండ బోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ కృషి

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్
- చుంచనకోటలో సీపీఐ 10వ మహాసభలు.

**సిద్దిపేట పవర్ చేర్యాల 8మే**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ నిరంతరం కృషి చేస్తుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ అన్నారు. చేర్యాల మండలంలోని చుంచనకోట గ్రామ సిపిఐ 10వ మహాసభల సందర్భంగా గురువారం గ్రామ చౌరస్తా వద్ద సిపిఐ జెండాను సీనియర్ నాయకుడు పొన్నబోయిన విఠలయ్య ఎగురవేశారు. అనంతరం జరిగిన మహాసభకు కామల్ల అయిలయ్య అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన అందే అశోక్ మాట్లాడుతూ.. 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో ఆవిర్భవించిన సిపిఐ తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం నుండి దేశ స్వాతంత్ర్య ఉద్యమం, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిందని అన్నారు. దున్నే వాడికి భూమి దక్కాలని 10 లక్షలు ఎకరాలు పేదలకు పంచి, 4500 మంది కమ్యూనిస్టులు ప్రాణత్యాగం చేసిన ఘనమైన చరిత్ర సిపిఐ కి మాత్రమే దక్కిందని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెంచి పేదల నడ్డీ విరుస్తుందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టారని విమర్శించారు. గత పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత గత ప్రభుత్వానిదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి సిపిఐ ఎంతగానో కృషిచేసిందని, అర్హులైన పేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ వికాస పథకం, రేషన్ కార్డులు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని గత పది సంవత్సరాల కాలంగా అనేక పోరాటాలు నిర్వహించామని గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేర్యాల డివిజన్ అంశాన్ని నీరుగార్చి మోసం చేసిందని, చేర్యాల ప్రాంతాన్ని రెండు మండలాలు హుస్నాబాద్, రెండు మండలాలను సిద్దిపేట డివిజన్ లో కలిపి విచ్చలవిడిగా విడదీసి ప్రాంతాన్ని మూడు ముక్కలుగా విడదీసిన ఘనత బీఆర్ఎస్ కే దక్కిందని అన్నారు. ఎన్నికల ముందు నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనగామ ఎన్నికల సభలో చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ప్రకటిస్తామని హామీ ఇచ్చారని



హామీని నెరవేర్చడం కోసం జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని చేర్యాల ప్రాంత ప్రజల చిరకాల కోరికను నెరవేర్చాలని కోరారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, డివిజన్ నాయకులు వలబోజు నరసింహ చారి, గూడెపు సుదర్శన్, నంగి కనకయ్య, నంగి సత్తయ్య, పొన్నబోయిన విఠలయ్య, గుంటి ఎల్లయ్య పాల్గొన్నారు.

**సిపిఐ నూతన కమిటీ ఎన్నిక..**

సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిగా ఇమ్మడి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా పుల్ల కుమార్, కోశాధికారిగా కామల్ల అయిలయ్య, కార్యవర్గ సభ్యులుగా బింగి అయిలుమల్లు, బింగి రామలింగయ్య, చెటుకూరి చంద్రయ్య, బింగి బాలయ్య, చేటుకూరి కనకయ్య, బింగి రామయ్య, బింగి బీరయ్య, బింగి బాలవ్వ, తదితరులు పాల్గొన్నారు.